కథ

# అద్భుతం

◆ ఎస్.ఎస్.రాణికుమారి ◆

**అమ్మా రాధా! పెళ్ళికి అందరం కల్సి వెళ్దామంటే పరీక్షలు రావటం కుదరదంటున్నావు. మేం వెళ్తే నువ్వొక్కదానివీ ఉండగలవా మరి!**

ఏం భయంలేదు నాన్నా! అమ్మా, మీరు వెళ్ళొచ్చేయండి. ఎంత... ఈ ఒక్కరాత్రే గదా, మీరుండనిది. రేపు ఉదయాని—కల్లా తిరిగొచ్చేస్తారు కదా! నాకేం భయంలేదు... మీరెళ్ళిరండి.



•••

**విదిలించుకొంటున్న ఆమెను లొంగదీస్తూ ఆమెపై పడ్డాడు.**

•••

ధైర్యంగా తల్లిదండ్రులను పొంపించింది రాధ.

అయితే జాగ్రత్త తల్లీ! అసలే రోజులు బాగాలేదు గేట్ లాక్ వేసుకో! డోర్సన్నీ సరిగ్గా వేసుకో... జాగ్రత్తలు చెప్పి బైల్దేరారు రాధ అమ్మా నాన్నలు దగ్గర బంధువులింట్లో పెళ్ళికని.

వాళ్ళు వెళ్ళిపోయాకా డోర్సన్నీ సరిగా వేసి, లాక్ వేసొచ్చి పడుకుంది.

బ్ర్...ర్...ర్...

కాలింగ్‌బెల్ మోతకు ఉలిక్కిపడి లేచి, నిద్ర కళ్ళతోనే వెళ్ళి తలుపుతీసిన రాధను నెట్టుకుని, లోపలికొచ్చి తలుపు వేసేశాడా ఆగంతకుడు.

కంగారుగా, భయంగా అరిచింది రాధ.

ముఖేష్.... నువ్వా... ఆశ్చర్యంగా, అసహ్యంగా చూసిందతన్ని ఎస్... నేనే... విధ్విలాసంగా నవ్వుతూ, ఈ రోజు నీ పొగరు అణచటానికే వచ్చాను. నలుగురిలోనూ నన్నవమానించిన నీపై ప్రతీకారం తీర్చుకుని మరీ వెళతాను. ఇపుడెవరొచ్చి విన్నాదుకొంటారో... హేళనగా అన్నాడు.

ముఖేష్... రాధ చదివే కాలేజీలో రౌడీ మూకకి లీడరు. ఒకరోజు కాలేజీలో... రాధపై అసభ్యంగా ప్రవర్తించబోయి, నలుగురిలోనూ రాధతో చెప్పుదెబ్బలు తిన్నాడు. అప్పట్నుంచీ పగబట్టి ఆమెపై ప్రతీకారానికి ఎదురుచూస్తున్నాడు. ఇపుడు విషయం తెల్సుకుని వొచ్చి, అవకాశం దొరకటంతో రెచ్చిపోతున్నాడు.

ప్లీజ్... ముఖేష్... నన్నేం చేయకు... చేతులు జోడించి ప్రార్థించింది. ఊహూ... కవితకు కఠినశిల కరుగుతుందా? ముందుకొచ్చి ఆమెను ఒడిసిపట్టుకున్నాడు. విదిలించుకుంటున్న ఆమెను లొంగదీస్తూ ఆమెపై పడ్డాడు.

కెవ్వున అరిచింది రాధ, శీలం పోతుందన్న భయంతో.

"కట్..." గట్టిగా అరిచాడు డైరెక్టర్ సీన్ అద్భుతంగా వొచ్చిందన్న ఆనందంతో. ❀